మక్తల్ : వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

పాలమూరు : దుర్గాదేవి అవతారంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి

నవాబ్‌పేట : శాకాంబరీదేవీగా దర్శనమిస్తున్న ఫతేపూర్ మైసమ్మ దేవత

జడ్చర్లలోని సకలదేవతల ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మరికల్ : వాసవీమాతకు తులాభారం నిర్వహిస్తున్న నిర్వాహకులు

మక్తల్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూర్ణాహుతిలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి దంపతులు

పాలమూరు ఖ్యాతిని చాటాలి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

విదేశీవిద్య సదస్సు బ్రోచర్లు, అప్లికేషన్ ఫారాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, జేపీఎన్‌సీఈ చైర్మన్, విదేశీ ప్రతినిధులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 11 : పాలమూరులో విదేశీ విద్యా సదస్సు నిర్వహించడం అభినందనీయమని, జిల్లా ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చాటాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాల, వన్ విండో సంస్థ సంయుక్తంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో విదేశీ విద్యా అవగాహన సదస్సు నిర్వహించారు. లోక్ నాయక్ భారతరత్న జయప్రకాశ్ నారాయణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే యెన్నం, జేపీఎన్‌సీఈ చైర్మన్ కేఎస్ రవికుమార్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విదేశీ విద్య సదస్సు ద్వారా విద్య, అవకాశాలు, భవిష్యత్తు లక్ష్యాలు తదితర అంశాలు తెలుస్తాయన్నారు. కేఎస్ రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఇంజినీరింగ్ కళాశాలల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జేపీఎన్‌సీఈ 25 సంవత్సరాలకు పైబడి దిగ్విజయంగా కొనసాగుతూ ఇప్పటికే 15వేలకు పైగా విద్యార్థులు విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కళాశాలకు అటానమస్ రావడంతో పాలమూరు ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడించిందన్నారు. కార్యక్రమాల్లో జేపీఎన్‌సీఈ కార్యదర్శి వెంకట రామరావు, ప్రిన్సిపాల్ సుజీవన్‌కుమార్, డల్లాస్ బాప్టిస్ట్ యూనివర్సిటీ ప్రోగ్రాం డైరెక్టర్ జోసఫ్ పార్క్, ప్రతినిధి సంజయ్, పురుశోత్తం, టీపీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, వన్ విండో సంస్థ ప్రతినిధి వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆయుధపూజ

పాలమూరు, అక్టోబర్ 11 : మహబూబ్‌నగర్ రూరల్‌లోని రామిరెడ్డిగూడెం వద్ద ఉన్న మిషన్‌భగీరథ ప్లాంట్ వద్ద పంప్‌హౌస్‌లో శుక్రవారం ఆయుధపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నర్సింహారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ పాల్గొన్నారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి

ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఊట్కూర్, అక్టోబర్ 11 : సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేపట్టాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్‌కాంత్, మైపాల్‌రెడ్డి, రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏవో గణేశ్‌రెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు పత్తి రైతులను దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పత్తి రైతులు ఆంజనేయులు, రాజు, సుదర్శన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సర్దార్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Smt. D. Vasantha W/o D. Yella Reddy, aged: 54 years, Occ: Teacher, R/o H.No.7-4-22, Venkateshwara Colony, Mahabubnagar. **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of house No.4-107/1/A, over plot no. 73, LP No. 89/96 an extent of 200 sq. yards (167.20 sq. mts), RCC roof plinth area 620 sq. fts., in Sy.No. 289, 290,291,307/P, 308, 309/P, 312/P, 313, situated within the limits of Christianpally, Mahabubnagar Dist., **Bounded by: East:** plot no.80, **West:** 33 ft road, **North:** plot no. 72, **South:** plot no.74.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

ఒప్పంద టీచర్లకు అండగా ఉంటాం

మక్తల్, అక్టోబర్ 11 : గురుకుల పాఠశాలలో ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలో ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను విన్నవించారు. ఇందుకు ఆయన స్పందించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సామన్‌పల్లి, మంతన్‌గౌడ్ గ్రామాల్లో వంటగ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు.

ప్రవక్త బోధనలు ఆచరణీయం

ఊట్కూర్, అక్టోబర్11 : మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయమని జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర నాయకుడు అబ్దుల్ రషీద్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మదర్సా ఫైజుల్ హుదాలో ప్రవక్త జీవితంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

- పాలమూరు బస్టాండ్‌లో జనజాతర
- బస్సుల్లేక గంటల తరబడి ప్రయాణికుల నిరీక్షణ
- ప్రమాదభరితంగా ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం
- ప్రత్యేక బస్సుల పేరిట ఆర్టీసీ అధిక చార్జీల వసూలు

మహబూబ్‌నగర్‌లోని బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

ప్రయాణం.. ప్రయాస

బస్సులు లేకపోవడంతో ఆటోలో వెనుక కూర్చొని ప్రయాణిస్తున్న మహిళలు

మహబూబ్‌నగర్ అర్బన్ అక్టోబర్ 11 : దసరా పండగ నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికుల రాకపోకలతో పాలమూరు ఆర్టీసీ బస్టాండ్ కిక్కిరిసిపోయింది. సరిపోయినన్ని బస్సులు లేక ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. తాండూరుకు బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చేసేది లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. దీంతో ప్రైవేట్ వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను ప్రమాదభరితంగా తరలించారు. చేసేది లేక ప్రయాణికులు ఆపసోపాలు పడుతూ గమ్యస్థానాలకు చేరుకున్నారు. కాగా, దసరా పండుగకు పది రోజుల ముందుగానే ఉమ్మడి జిల్లాల్లో 694 ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామని ఆర్టీసీ అధికారులు చెప్పినా ప్రజలకు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. ఈ విషయమై ఆర్ఎం శ్రీదేవి, డిపో మేనేజర్ సుజాతను వివరణ కోరగా, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బొలెరో వాహనంలో కిక్కిరిసి ప్రయాణిస్తున్న దృశ్యం

పరిమితికి మించి ఆటోలో ప్రమాదకరంగా వెళ్తున్న ప్రయాణికులు

ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

బంగారు మైసమ్మ ఆలయానికి బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

నవాబ్‌పేట, అక్టోబర్ 11 : మండలంలోని కొల్లూరు పంచాయతీ మదిర సత్రోనిపల్లితండాలో బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఎద్దుల బండ్లను అందంగా అలంకరించి అమ్మవారి ఆలయం చుట్టూ తిప్పారు. కొల్లూరు, సత్రోనిపల్లి తండాతోపాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తుల్సీరాంనాయక్, సుధీర్‌రెడ్డి, చందర్‌నాయక్, రఘు, రాజు, రఘుగౌడ్, సేవ్యానాయక్, వాసుయాదవ్, ఖాజా, రత్నబాబునాయక్, రామ్‌మోహన్‌రెడ్డి, గోపాల్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

దేవరకద్ర, అక్టోబర్ 21 : మండలంలోని పెద్ద గోప్లాపూర్ సమీపంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గొర్రెల కాపరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిల్లె గోపాల్, సీఐటీయూ నాయకుడు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఘటనా స్థలంలో గొర్రెల కాపరులతో వివరాలు తెలుసుకొని వారితో మాట్లాడారు. గొర్రెలకు, మేకలకు జనరల్ ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వమే బాధ్యతగా చేయించాలన్నారు. నష్టపోయిన కుటుంబాలకు రూ.12లక్షల నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బీసీ కమిషన్ సభ్యురాలికి సన్మానం

మరికల్, అక్టోబర్ 11 : తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలుగా నియమితులైన బాలలక్ష్మిని శుక్రవారం జిల్లా బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ప్రజాపతిరాజు, ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్ మట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారిణి అయిన బాలలక్ష్మి బీసీ సమస్యలపై గళమెత్తి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు రామాంజనేయులుగౌడ్, రంగప్ప, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ పొందిన సంగీతకు..

మూసాపేట, అక్టోబర్ 11 : మండలంలోని జానంపేట గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన తాళ్లగడ్డకు చెందిన సంగీతను శుక్రవారం గౌడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన మాలెల నాగలక్ష్మి, నర్సింహులు గౌడ్ దంపతుల కూతురు సంగీత ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీలో ఉద్యోగం సాధించింది.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది..

మహ్మదాబాద్, అక్టోబర్ 11 : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవపదమైందని మాజీ ఎంపీపీ శాంతిరంగ్య అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఉపాధ్యాయ బాధ్యతలు తీసుకున్న వారిని శుక్రవారం ఘనంగా సన్మానించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

- రోడ్లు, భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

బాలానగర్/దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), అక్టోబరు 11 : రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల రూపకల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని రోడ్లు, భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బాలానగర్ మండలం పెద్దాయపల్లి శివారులోని 18 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో శుక్రవారం 28 ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం శంకుస్థాపనలు చేస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 25ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.వందకోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ విద్యార్థులకు 4నుంచి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాలు చేపడుతుందని, క్రీడా స్థలాలు, లైబ్రరీలు, ఈతకొలనులు తదితర అన్నిరకాల సౌకర్యాలతో ప్రైవేటు విద్యా సంస్థలకు తీసిపోని విధంగా పాఠశాల నిర్వహణ సాగుతుందని వివరించారు. అనంతరం చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామ శివారులో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డితో కలిసి యంగ్ ఇండియన్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి, జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈఈ సంధ్య, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మాజీ ఎమ్మెల్యేలు స్వర్ణమ్మ, సీతమ్మతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, అక్టోబర్ 11 : మండలంలోని పొల్కంపల్లి బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహులు తల్లి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో శుక్రవారం బాధిత కుటుంబాన్ని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆల వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్, శివరాములు, మధు, నర్సింహులు ఉన్నారు.

హస్నాపూర్‌లో..

భూత్పూర్, అక్టోబర్ 11 : మండలంలోని హస్నాపూర్‌లో అనారోగ్యంతో దామోదర్‌రెడ్డి మృతిచెందాడు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, నారాయణగౌడ్, మురళీధర్‌గౌడ్, నర్సింహ్మయాదవ్ పరామర్శించారు.

పర్సంటేజీల మీద ఉన్న ఆసక్తి ప్రజాపాలనపై లేదు

- ఎంపీ డీకే అరుణ

దుర్గాదేవీకి పూజలు చేస్తున్న ఎంపీ డీకే అరుణ

మరికల్,/ధన్వాడ, అక్టోబర్ 11 : కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు పర్సంటేజీల మీద ఉన్న ఆసక్తి ప్రజాపాలనపై లేకుండా పోయిందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. శుక్రవారం మరికల్ మండలంలోని తీలేరు, ధన్వాడ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ మూసీ నది ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాల్పడుతుందని విమర్శించారు. తెలంగాణలో దోచుకున్న డబ్బులను ఇతర రాష్ట్ర ప్రచారాలకు వాడుకుంటుంటున్నదన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చేస్తామని చెప్పినా ఇప్పటికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయడం లేదన్నారు. దసరా నాటికి రైతు భరోసా ఇస్తామని చెప్పి నేడు వాటి ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చేస్తానని ఇప్పటివరకు ఎందుకు చెయ్యలేదో ముఖ్యమంత్రి రైతులకు చెప్పాలని డిమాండ్ చేశారు. దసరా నాటికి రైతు భరోసా ఇస్తామని, దసరా వచ్చిన రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నదని దుయ్యబట్టారు.

ప్రజలకు దసరా శుభాకాంక్షలు : కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 11 : దసరా పండుగ ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపి విజయాలు చేకూర్చాలని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

21న షార్ట్ ఫిలీం, ఫొటోగ్రఫీ పోటీలు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 11 : పోలీసు ఫ్లాగ్ డే సందర్భంగా పోలీసు సంబంధిత అంశంపై ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ జానకి తెలిపారు. శుక్రవారం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21న ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ తీసి పోటీలో పాల్గొనాలని సూచించారు. పోలీసుల త్యాగాలు, విధుల్లో కనబరుస్తున్న తెగువ, మూఢ నమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలపై అవగాహన, అత్యవసర సమయంలో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో సేవ, సైబర్ నేరాల నివారణ, ఈవ్ టీజింగ్, షీటీమ్స్, మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆనర్థాలపై తీసిన 3 ఫొటోలు, 3నిమిషాల నిడివితో వీడియోతో ఈ నెల 20వ తేదీన సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో గానీ, డీఎస్పీ కార్యాలయంలో అందించాలన్నారు.

విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

పొన్నకల్‌లో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ కల్యాణ్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 11 : అడ్డాకుల మండలంలోని పొన్నకల్‌లో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామానికి చెందిన దోనూర్ లింగారెడ్డి కుమారుడు డాక్టర్ కల్యాణ్‌రెడ్డి హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోదలో ఆర్థో వైద్య నిపుణుడిగా పనిచేస్తున్నారు. ఆయన గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి 65మంది రోగులకు పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయడంతోపాటు సూచనలు చేశారు. కార్యక్రమంలో లింగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

మరికల్, అక్టోబర్ 11 : గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని అఖిలపక్ష నాయకులు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో మరికల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రికెట్ క్లబ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు, యువకులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకుడు సురేశ్‌తోపాటు గ్రామీణ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మిడ్జిల్, అక్టోబర్ 11 : మండలంలోని కొత్తపల్లి శివారులోని దుందుభీవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. కాగా, మండలంలోని వాడ్యాల్, మున్ననూర్, మిడ్జిల్, వెలుగొమ్ముల, చిల్వేర్ శివారులోని దుందుభీవాగు నుంచి ఇసుక అక్రమ రహణా జరుగుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదని రైతులు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

బాలానగర్, అక్టోబర్ 11 : బాలానగర్ ఎంపీడీవోగా అనిల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శరత్‌చంద్రబాబు పదవీ విరమణ అనంతరం ఎంపీవోగా పనిచేస్తున్న విజయకుమారి ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాద్ హెచ్ఎండీఏలో డివిజనల్ అకౌంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి బాలానగర్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భూత్పూర్, అక్టోబర్ 11 : అమిస్తాపూర్‌కు చెందిన వీరాపురం మల్లయ్య(35) హైదరాబాద్‌లోని ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మల్లయ్య తాగుడుకు బానిసై ఆర్థిక ఇబ్బందులతో ఈనెల 7వ తేదీన ఇంట్లో ఉరేసుకున్నాడన్నారు. చికిత్స కోసం ఉస్మానియా దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఎద్దు మృతి

మక్తల్, అక్టోబర్ 11 : ఆర్టీసీ బస్సు ఢీకొని కాడెద్దు మృతి చెందిన ఘటన మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు తిరుమలాపురం శివారులో శుక్రవారం చోటుచేసుకున్నది. తిరుమలాపురానికి చెందిన మల్లేశ్ శుక్రవారం ఉదయం తన కాడెద్దులతో పొలం పనులకు వెళ్తున్నాడు. రాయచూర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నిర్లక్ష్యంగా నడిపి ఎద్దును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు బాధిత రైతు తెలిపారు. రైతు మల్లేశ్‌కు సైతం స్వల్పంగా గాయాలయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 11 : వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మద్దిగట్లకు చెందిన నాగన్న (నాగరాజు)(35) అడ్డాకులలోని కాటవరం సమీపంలోని క్వారీలో ఇటాచీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం పనిముగించుకొని మోటర్ సైకిల్‌పై అడ్డాకుల జాతీయ రహదారిపైకి రాగానే బైక్ అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. చికిత్స కోసం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య సుమిత్ర, పిల్లలు ఉన్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, **LAYAKAT ALI** S/o: **USMAN ALI**, Passport No : **E 4629059** R/o : 11-10/A, Gundmal Village, Narayanpet - 509339. Changed my name as **LAYAK ALI.**
NT-MBNR

CHANGE OF NAME
★ I, **MOHAMMED ABDUR RAHMAN** S/o **MOHAMMED ABDUL ALEEM,** Passport No : **K 6416703**, R/o : 3-1-129/A, Makka Masjid, Veerannapet, Mahabubnagar - 509001, Changed my name as **MOHAMMED ABDUL RAHMAN.**
NT-MBNR

CHANGE OF NAME
★ I, **JAMEELA** W/o **SHAIK RAFEEQ AHMED**, R/o : 3-4-67, Madina Masjid, Mahabub Nagar - 509001, Changed my name as **JAMEELA BEGUM**
NT-MBNR

ఇల్లు అమ్మబడును
★ వనపర్తిలోని చాణక్య హైస్కూల్ సమీపంలో 227 చదరపు గజాలు గల ఇల్లు అమ్మకానికి ఉంది. సెల్: 8712121097 ను సంప్రదించండి.
NT-MBNR

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-